ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 05.06.2026 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు గుజరాత్‌లోని సూరత్‌లో పర్యటించనున్నారు.
2. భారత రిజర్వ్ బ్యాంక్ ఈరోజు తన ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మార్పు లేకుండా యధాతథంగా కొనసాగించింది.
3. ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నారు.
4. నైరుతి ఋతు పవనాలు నిన్న కేరళ తీరం దాటడంతో ఈరోజు కేరళం , కర్ణాటక రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియచేసింది.

**PM - GUJARAT AND DAMAN**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు గుజరాత్‌లోని సూరత్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రహదారులు, విద్యుత్, పారిశ్రామిక రంగాలలో 18 వేల 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభిస్తారు. ప్రధాని మోదీ మొదట హజీరాను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న పారిశ్రామిక, మౌలిక వసతుల ప్రాజెక్టులను సమీక్షిస్తారు, ఆపై మధ్యాహ్నం భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం ప్రధాని దామన్‌ను సందర్శించనున్నారు. దామన్‌లో సుమారు 2,970 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రాంతీయ మౌలిక సదుపాయాలకు భారీ ఊతాన్నిస్తూ, ఎనిమిది వరుసల వడోదర-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలోని కీలక ప్యాకేజీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు దేశానికి అంకితం చేస్తారు. ఇది గుజరాత్ - మహారాష్ట్రల మధ్య రవాణా అనుసంధానాన్ని గణనీయంగా

మెరుగుపరుస్తుంది. గిరిజన ప్రాంతాలకు స్టాట్యూ ఆఫ్ యూనిటీకి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు వీలుగా జాతీయ రహదారి 56 లోని కీలక విభాగాలను నాలుగు వరుసల రహదారిగా మార్చే పనులకు కూడా మోదీ శంకుస్థాపన చేస్తారు.

**NSD**

**PM - YOGASANA CHAMPIONSHIP**:

వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్'లో పాల్గొంటున్న క్రీడాకారులు తమ స్వదేశాలకు తిరిగి వెళ్ళినప్పుడు, ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన 'యోగా 365' ప్రచారానికి ప్రపంచ రాయబారులుగా మారాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవంలో మోదీ మాట్లాడుతూ... ఏడాది పొడవునా ప్రజలు యోగాతో ముడిపడి ఉండేలా ప్రోత్సహించడానికి సమాజాలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ 'యోగా 365' ప్రచారాన్ని ప్రారంభించిందని చెప్పారు.

**బైట్ ... నరేంద్రమోదీ, ప్రధానమంత్రి**

అహ్మదాబాద్ వేదికగా మొదటి వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్ జరుగుతున్న తరుణంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ పోటీల్లో 60కి పైగా దేశాల నుండి 400 కంటే ఎక్కువ మంది పోటీదారులు పాల్గొంటున్నారు. జూన్ 4 నుండి 8 వరకు జరుగుతున్న ఈ ఈవెంట్, యోగాసనాలను ఒక క్రమబద్ధమైన అంతర్జాతీయ క్రీడగా అభివృద్ధి చేయడానికి ఒక మైలురాయి లాంటి ప్రయత్నంగా పరిగణించబడుతోంది.

**NSD**

**REV. RBI-MONETARY POLICY:**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వరుసగా రెండవ ద్రవ్య విధాన సమీక్షలోనూ కీలక వడ్డీ రేట్లను మార్చకుండా యథాతథంగా ఉంచింది. ఈరోజు ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ, ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ద్రవ్య విధాన కమిటీ

ఏకగ్రీవంగా రెపో రేటును 5.25 శాతంగా కొనసాగించాలని నిర్ణయించిందని, అదే సమయంలో తటస్థ విధాన వైఖరిని అవలంబిస్తోందని తెలియజేశారు.

**బైట్ ... సంజయ్ మల్హోత్ర, ఆర్బీఐ గవర్నర్**

స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5 శాతంగా ఉండగా, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు బ్యాంక్ రేటు 5.5 శాతంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్‌బీఐ జీడీపీ వృద్ధి అంచనాను అంతకుముందు అంచనా వేసిన 6.9 శాతం నుండి 6.6 శాతానికి తగ్గించింది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లలో అస్థిరత వాతావరణ సంబంధిత ఆటంకాలను వృద్ధికి ఉన్న ప్రధాన ప్రతికూల అంశాలుగా గవర్నర్ పేర్కొన్నారు. కేంద్ర బ్యాంక్ తన ద్రవ్యోల్బణ అంచనాను కూడా 4.6 శాతం నుండి 5.1 శాతానికి పెంచింది. ద్రవ్యోల్బణం నిర్దేశిత పరిమితిలోనే ఉంటుందని అంచనా వేసినప్పటికీ, పెరుగుతున్న ఇంధన ధరలు అధిక ఉత్పత్తి ఖర్చులు రాబోయే నెలల్లో ధరలపై మరింత ఒత్తిడిని పెంచే అవకాశం ఉందని రిజర్వ్ బ్యాంక్ తెలియజేస్తోంది. విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి, ఆర్‌బీఐ 15, 30 40 సంవత్సరాల కాలపరిమితితో ప్రభుత్వ సెక్యూరిటీలను జారీ చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే ఈక్విటీ మార్కెట్లలో ప్రవాస భారతీయులు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా ఇతర అర్హత కలిగిన విదేశీ పెట్టుబడిదారులకు ఆర్‌బీఐ పెట్టుబడి అవకాశాలను మరింత మెరుగుపరిచింది.

**NSD**

**DAY PM – ENVIRONMENT:**

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీ అందరికీ తన శుభాకాంక్షలు తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణపై మక్కువ చూపే వారందరినీ అభినందించారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) వంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం దాదాపు 1.1 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని పెంచడంలో గణనీయమైన సహకారాన్ని అందించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సోషల్ మీడియాలో వరుస పోస్ట్‌ల ద్వారా స్పందించిన మోదీ, పర్యావరణాన్ని పరిరక్షించాలనే స్థిరమైన వృద్ధిని

పెంపొందించాలనే నిబద్ధతను పునరుద్ఘాటించడానికి ఈరోజు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో హరిత పరిధిని విస్తరించడానికి అనేక జంతు జాతుల జనాభాను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 'ఒకే భూమి, ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు' అనే సూత్రంతో నడుస్తూ, మిషన్ లైఫ్ స్ఫూర్తితో భారతదేశం మరింత పరిశుభ్రమైన, పచ్చని మరింత స్థిరమైన భూగ్రహం కోసం కృషిని కొనసాగిస్తుందని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. సామూహిక ప్రయత్నాలు, పటిష్టమైన విధానాలు, సైన్స్ ఆవిష్కరణలపై నమ్మకం ఎలా పర్యావరణాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయో దేశ ప్రజలు నిరూపించారని మోదీ పేర్కొన్నారు. ప్రత్యేక జంతు జాతుల పునరుద్ధరణలో సాధించిన విశేషమైన పురోగతిని వివరిస్తూ, గ్రేట్ ఇండియన్ బస్టర్డ్, మంచు చిరుతలు, ఎలుగుబంట్లు చిరుత పులుల పరిరక్షణ ప్రయత్నాలు, స్థిరమైన నిబద్ధత వన్యప్రాణులను పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడానికి ఎలా సహాయపడుతుందో ఒక ఉదాహరణగా నిలుస్తాయని మోదీ చెప్పారు.

**NSD**

**VP-ENV DAY:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన జీవనం జీవవైవిధ్య రక్షణ పట్ల తమ నిబద్ధతను బలోపేతం చేయాలని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా పోస్ట్‌లో రాధాకృష్ణన్ మాట్లాడుతూ... ప్రకృతితో మమేకమై జీవించడాన్ని భారతదేశ నాగరికత సంస్కృతి ఎప్పటి నుంచో తన పౌరులకు నేర్పుతోందని అన్నారు. వనరులను వివేకంతో పంచుకోవాలని అన్ని జీవులను రక్షించాలని సూచించే తమిళ సాహిత్యం 'తిరుక్కురళ్' లోని ఒక సందేశాన్ని ఉపరాష్ట్రపతి ఈ సందర్భంగా ఉటంకించారు. స్థిరత్వం అన్ని రకాల జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం ప్రాథమిక విధి అని ఇది మనకు గుర్తు చేస్తుందని ఆయన అన్నారు.

**NSD**

**DAY BHUPENDER - ENV DAY:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ వాతావరణం భవిష్యత్తు కోసం ప్రకృతి నుండి స్ఫూర్తి పొందుతూ కొనసాగాలనే ప్రతిజ్ఞను పునరుద్ధరించాలని దేశప్రజలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా పోస్ట్‌లో మంత్రి మాట్లాడుతూ, వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో ప్రకృతి మనకు అతిపెద్ద మిత్రుడని పేర్కొన్నారు.

**NSD**

**BJP-ANNAMALAI:**

తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సమర్పించిన రాజీనామాను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆమోదించారు. ఇటీవల అన్నామలై తన రాజీనామా లేఖను బీజేపీ అధ్యక్షుడికి సమర్పించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పుట్టినరోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా పోస్ట్‌లో మోదీ స్పందిస్తూ, రాష్ట్ర ప్రగతి కోసం యోగి ఆదిత్యనాథ్ చేసిన కృషి ఎంతో గమనార్హమైనదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, సర్వతోముఖాభివృద్ధిని నిర్ధారించడంపైనే దృష్టి పెట్టారని ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు.

**NSD**

**PREZ - PADMA AWARD:**

ఈనెల 23వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న రెండవ పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2026 సంవత్సరానికి 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులను బహూకరించనున్నారు. గత నెలలో జరిగిన మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి 66 మంది ప్రముఖులకు పద్మ అవార్డులను అందజేశారు. ఈ ఏడాది ఐదు పద్మవిభూషణ్, 13 పద్మభూషణ్ 113 పద్మశ్రీ అవార్డులతో కలిపి మొత్తం 131 పద్మ అవార్డుల ప్రదానానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.

**NSD**

**TRUMP IRAN NEGOTIATIONS:**

ఇరాన్‌తో చర్చలు జరపడంలో అమెరికా ఇంకా నిమగ్నమై ఉందని యుఎస్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. అయితే టెహ్రాన్ ( ఇరాన్) అణు ఆయుధాన్ని తయారు చేయకుండా శాశ్వతంగా నిరోధించేలా ఏ ఒప్పందమైనా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. అణు విస్తరణ నిరోధమే తన ప్రభుత్వ విధానం ప్రధాన లక్ష్యమని ట్రంప్ వైట్ హౌస్‌లో పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే ఏ ఒప్పందం ప్రకారం కూడా ఇరాన్‌ను అణు ఆయుధాన్ని పొందనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

**NSD**

**EVE IMD - WEATHER**:

నైరుతి రుతుపవనాలు ఈరోజు కేరళను తాకాయి. రాబోయే ఏడు రోజుల్లో కేరళ, కర్ణాటకలలో భారీ నుండి అతి భారీ వర్షాలు, తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మాహే, పుదుచ్చేరి, కరైకాల్‌లలో కూడా ఇవాళ భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**NSD**

**DAY PM – ENVIRONMENT:**

Prime Minister Narendra Modi has said that initiatives like Ek Ped Maa Ke Naam have made significant contributions towards adding nearly 1.1 lakh hectares of forest every year. Mr Modi today extended his best wishes to everyone on World Environment Day, applauding all those passionate about environmental conservation. In a series of posts on social media, Mr Modi remarked that this day serves to reaffirm the commitment to protecting the environment and furthering sustainable growth. He highlighted the numerous government initiatives over the last decade that have expanded green cover and increased the population of several animal species. The Prime Minister affirmed that guided by the principle of One Earth, One Family and One Future, India will continue working towards a cleaner, greener, and more sustainable planet through the spirit of Mission

LiFE. Mr Modi noted that the people of the country have demonstrated how collective efforts, robust policies, belief in science, and innovation can significantly improve the environment. Highlighting noteworthy strides in special species recovery, the Prime Minister pointed out that conservation efforts for the Great Indian Bustard, snow leopards, sloth bears, and Cheetahs offer a glimpse of how sustained commitment can help restore wildlife and ecosystems.

**VP-ENV DAY:**

Vice President C P Radhakrishnan has urged countrymen to strengthen their commitment to environmental conservation, sustainable living, and the protection of biodiversity on the occasion of World Environment Day. In a social media post, Mr Radhakrishnan said that India's civilization wisdom has long taught its citizens to live in harmony with nature. The Vice President quoted a message from Tamil literature, Thirukkural, which advises sharing resources judiciously and protecting all living beings. He said that it reminds that sustainability and compassion towards all forms of life are fundamental duties. The Vice President advised every citizen to work together to build a greener, healthier, and more prosperous future for generations to come.

**DAY BHUPENDER - ENV DAY:**

On the occasion of World Environment Day today, Union Environment, Forest and Climate Change Minister Bhupender Yadav urged countrymen to renew the pledge to remain inspired by Nature for the Climate and Future. In a social media post, the Minister said that Nature is the greatest ally in the fight against climate change. He added that every tree planted, every ecosystem restored, and every sustainable choice made strengthens the collective future of the nation. He encouraged every citizen to work together to build a greener, cleaner and more resilient India for generations to come. **The Minister highlighted that over the last 12 years, India has made great strides in wildlife conservation under Prime Minister Narendra Modi's environmentally sensitive leadership. He noted that at a time when the world is losing wildlife, India continues to ensure they thrive and prosper.**

**BJP-ANNAMALAI:**
BJP President Nitin Nabin has accepted the resignation submitted by the Tamil Nadu party State chief K. Annamalai from the primary membership of the Party. Recently Annamalai had submitted his resignation to the BJP President.

**REV. RBI-MONETARY POLICY:**
The Reserve Bank of India has kept key interest rates unchanged for the second consecutive monetary policy review in the current financial year. Announcing the bi-monthly monetary policy today, RBI Governor Sanjay Malhotra said the Monetary Policy Committee has unanimously decided to retain the repo rate at 5.25 per cent while maintaining a neutral policy stance. Accordingly, the Standing Deposit Facility rate remains at 5 per cent, while the Marginal Standing Facility rate and the Bank Rate continue at 5.5 per cent. The RBI has revised its GDP growth projection for the current financial year downward to 6.6 per cent from the earlier estimate of 6.9 per cent. The Governor cited prolonged global supply chain disruptions, volatility in international financial markets and weather-related shocks as key downside risks to growth. The central bank has also raised its inflation forecast to 5.1 per cent from 4.6 per cent. While inflation is expected to remain within the target range, rising fuel prices and higher input costs could exert upward pressure on prices in the coming months. On Exchange rates of Rupee, the RBI Governor reiterated that, We do not target any specific level or band; instead, we allow the exchange rate to be determined by market forces. To attract foreign capital, the RBI announced that government securities will be issued with 15, 30 and 40-year tenors and several restrictions on foreign portfolio investment in government securities will be removed. The RBI has also enhanced investment opportunities for Non-Resident Indians, Overseas Citizens of India and other eligible overseas investors in equity markets.

**PM - YOGI ADIYANATH:** Prime Minister Narendra Modi has extended his best wishes to the Chief Minister of Uttar Pradesh, Yogi Adityanath on his birthday. In a social media post, Mr Modi stated that his work towards the progress of the state is noteworthy. The Prime Minister highlighted that Yogi Adityanath has always focused on improving the quality of life for the people and ensuring all-round growth.

**PREZ - PADMA AWARD:** President Droupadi Murmu will confer the Padma awards to 65 eminent personalities for the year 2026 at the second civil investiture ceremony on 23rd of this month. Earlier last month, the President had presented Padma Awards to 66 eminent personalities at the 1st Civil Investiture Ceremony at Rashtrapati Bhavan. This year, the President has approved conferment of 131 Padma awards including five Padma Vibhushan, 13 Padma Bhushan and 113 Padma Shri awards.
The awards are announced on the occasion of the Republic Day every year. The prestigious civilian honours are given in various fields - art, social work, public affairs, science and engineering, trade and industry, medicine, literature and education, sports and civil service. Padma Vibhushan is awarded for exceptional and distinguished service, while Padma Bhushan for distinguished service of high order and Padma Shri for distinguished service in any field.

**TRUMP IRAN NEGOTIATIONS:** US President Donald Trump has said the United States remains engaged in negotiations with Iran but insisted that any agreement must permanently prevent Tehran from acquiring a nuclear weapon. It was stated by Trump at the White House that nuclear non-proliferation remains the central objective of his administration's approach. While stressing that Iran would never be allowed to obtain a nuclear weapon under any future deal. The 2015 nuclear agreement was criticized as a pathway to an Iranian nuclear weapon, with it being asserted that any new accord would be fundamentally different. Previous US strikes on Iranian nuclear facilities were defended, with the sites said to have been "obliterated" and kept under close surveillance. A warning was also issued that a swift response would be carried out if American troops were targeted, while diplomatic engagement with Iran's leadership was said to remain possible in support of a long-term agreement. Trump's remarks came amid continued diplomatic efforts to reach a long-term arrangement on Iran's nuclear programme and regional security issues. The Strait of Hormuz remains one of the world's most important energy chokepoints, carrying a significant share of global oil shipments.